www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 1 అక్టోబర్ 2024



శ్రీసిటీ మ్యాంగో రిసార్ట్‌కు 'బెస్ట్ ఎకో ఫ్రెండ్లీ' అవార్డు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం

శ్రీసిటీ మ్యాంగో రిసార్ట్ 'బెస్ట్ ఎకో ఫ్రెండ్లీ' (ఉత్తమ పర్యావరణ అనుకూల హోటల్) అవార్డును టూరిజం, సాంస్కృతిక శాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్, టూరిజం అథారిటీ సిఇఒ ఎం.అభిషిక్త్ కిషోర్ చేతుల మీదుగా రిసార్టు జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు అందుకున్నారు. శ్రీసిటీలోని సుందర సువిశాల ప్రాంతంలో ఉన్న మ్యాంగో రిసార్ట్ 20 లగ్జరీ కాటేజీలు, 10 సాధారణ గదులను కలిగి ఉంది. ఇక్కడ బస చేసే అతిథులు మంచి ప్రకతిని వీక్షించడంతో పాటు కయాకింగ్, ట్రెక్కింగ్, సైక్లింగ్, పక్షులను వీక్షించడం వంటి వివిధ రకాల కార్యకలాపాలను ఆస్వాదించవచ్చు. ఇక్కడ గ్లోబల్ కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా రూపొందించబడిన పలు రకాల అంతర్జాతీయ వంటకాలు అందుబాటులో ఉంటాయి.

'లోకల్' ఓకే అంటేనే..!

కోర్టు నోటీసులు బేఖాతర్

'ఉపాధి' ఎపిఒ ఓవరాక్షన్



సోమవారం గ్రీవెన్స్ సెల్‌లోనూ 'లోకల్' రాజకీయాల వైపే ఎపిఒ తీరు

- ఫీల్డ్ అసిస్టెంట్లపై వేటు
- అనధికారికంగా నియామకాలు
- 'ఉపాధి' రాజ'కీ'యం

ప్రజాశక్తి - కోట

'మీరు ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొనసాగాలంటే మాకేం అభ్యంతరం లేదు... 'లోకల్' పార్టీ నాయకులు 'ఓకే' అంటే మేం 'ఓకే'.. మీమీ నాయకులను కలిసి ప్రసన్నం చేసుకోండి.. మీ మీ ఉద్యోగాలు చేసుకోండి' ఇది ఎపిఒ తీరు.. 'ఉపాధి'లో ఉద్యోగ భద్రత ఎలా ఉందో పై వ్యాఖ్యలు చెప్పకనే చెబుతుంది.. పేదల కడుపు నింపే 'ఉపాధి' హామీ పథకంలోనూ 'లోకల్' రాజకీయం రాజ్యమేలుతోంది. కోర్టు నోటీసులను బేఖాతర్ చేస్తోంది.

కోట మండలంలో 21 పంచాయతీలు ఉన్నాయి. గత 15 ఏళ్లుగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ పథకంలో విధుల్లో ఉన్నారు. అయితే మండలంలో కొన్ని నెలలుగా ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లను పనులు చేయనీకుండా, కొత్తవారిని రాజకీయ బలంతో నియమించి (రికార్డుపరంగా కాకుండా) పనులు చేయించుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్, వైసిపి, టిడిపి ప్రభుత్వాలు ఉన్నా వీరి ఉద్యోగాలకు ఢోకా లేకుండా ఉండేది. అయితే టిడిపి కూటమి హయాంలో పంచాయతీల్లో 'రాజకీయ హవా' నడుస్తోంది. నాయకుల కనుసన్నల్లో ఆరుగురు ఫీల్డ్ అసిస్టెంట్లపై వేటు వేసి, అనధికారికంగా కొత్తవారితో పనులు చేయించుకుంటున్నారు. సిద్దవరం, కొత్తపట్నం, అల్లంపాడు, వంజివాక, జరుగుమల్లి, కోట పంచాయతీల్లో ఇంగిలాల సోమశేఖర్, వాటంబేటి మస్తానయ్య, కర్లపూడి సుబ్రహ్మణ్యం, పామల పెంచలయ్య, కర్లపూడి వెంకట క్రిష్ణయ్య, యర్రమతి పద్మమ్మలను విధులకు దూరంగా ఉండాలని ఎపిఒ టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా చెప్పించినట్లు సమాచారం. దీంతో 15 ఏళ్లుగా విధుల్లో ఉన్న తమను ఏ ప్రాతిపదికన దూరంగా ఉంచుతారని హైకోర్టును ఆశ్రయించారు. అయితే కోర్టు సైతం 'యధావిధంగా విధుల్లో చేరండి' అని ఆదేశించింది. కోర్టు తీర్పును సైతం పీడీ శ్రీనివాస ప్రసాద్‌ను కలిసి చూపించగా 'మీరు యధావిధిగా విధుల్లో చేరండి' అని ఆయనా చెప్పి పంపించేశారు. అయితే ఎపిఒ మాత్రం 'లోకల్' రాజకీయం చేయడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై ఎపిఒను 'ప్రజాశక్తి' వివరణ కోరగా తమదేమీ లేదని, 'లోకల్ నాయకులను ప్రసన్నం చేసుకుంటే సరిపోతుంది' అని సమాధానం ఇవ్వడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఫీల్డ్ అసిస్టెంట్లు హైకోర్టు నోటీసులు చూపిస్తే దాట వేయడం గమనార్హం. విసుగెత్తిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఇటీవల ఎంపిడిఒ భవానిని కలవగా ఎపిఒతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని చెప్పారు. అయితే ఎపిఒ వారం రోజులుగా కార్యాలయానికి రాకపోవడం గమనార్హం. కొత్తపట్నం, కోట పంచాయతీలకు ఆరు నెలలుగా జీతాలు రాలేదని, మిగిలిన వారికి మూడు నెలలుగా జీతాల్లేవని సమాచారం. సోమవారం ఎంపిడిఒ భవానిని, ఎపిఒ పూర్ణిమ సమక్షంలోఫీల్డ్ అసిస్టెంట్లు జీతాల విషయమై వాగ్వాదానికి దిగారు. ఎపిఒ పూర్ణిమ 'లోకల్' రాజకీయాన్నే మాట్లాడుతూ పొంతన లేకుండా ఎంపిడిఒకు సమాధానం ఇవ్వడం గమనార్హం.

ఆరు నెలలుగా జీతాల్లేవు

బాధిత ఫీల్డ్ అసిస్టెంట్లు

గత కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాం నుంచి ఫీల్డ్ అసిస్టెంట్‌గా గత 15ఏళ్లుగా బతుకు జీవనం సాగిస్తున్నాం. ఈ ఉద్యోగంపైనే ఆధారపడి నా కుటుంబం ఉంది. ప్రస్తుతం ఆరు నెలలుగా జీతాల్లేవు. అప్పులు చేసుకుని బతుకుతున్నాం. యర్రమతి పద్మ స్పందిస్తూ తన భర్త చనిపోయాడని, బిడ్డలను పోషించుకోలేక రోడ్డున పడ్డానని వాపోయింది. అధికారులు మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

జీతాలిచ్చి విధుల్లో కొనసాగిస్తాం : శ్రీనివాస ప్రసాద్, పీడీ

ఫీల్డ్ అసిస్టెంట్లుకు న్యాయం జరిగేలా చూస్తాను. ఆరు నెలల జీతాలు ఇప్పించి, విధుల్లో కొనసాగించేలా చర్యలు తీసుకుంటాం. గతంలోనే ఈ విషయం చెప్పాను. మీ విధుల్లో మీరు ఉండండి అని తెలియజేశాను. ఎంపిడిఒ, ఎపిఒలతోనూ ఈ విషయమై మాట్లాడాను.

కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

సిఐటియు నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలంటూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో తిరుపతిలో నిరసన ప్రదర్శన, ధర్నా జరిగింది. తిరుపతిలో టిటిడి పరిపాలనా భవనం నుంచి పాత మున్సిపల్ కార్యాలయం వరకూ వందలాది మంది ఉద్యోగ కార్మికులతో నిరసన ప్రదర్శన జరిగింది. పాత మున్సిపల్ ఆఫీసు వద్ద జరిగిన ధర్నాకు జెఎసి ఛైర్మన్ గండికోట నాగ వెంకటేష్ అధ్యక్షత వహించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ టైంస్కేల్, కంటింజెంట్, పార్ట్‌టైం, గెస్ట్, పీస్‌రేట్, గౌరవ వేతనం తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. 2014 జూన్ ముందు నుండి నేషనల్ హెల్త్ మిషన్ ఇతర వైద్య ఆరోగ్య స్కీముల్లో పనిచేస్తున్న స్టాఫ్ నర్సులు, మెడికల్ సిబ్బందిని వివిధ వైద్య విభాగాల్లో వయోపరిమితి ఇచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, టీటీడీ సమగ్ర శిక్ష, స్విమ్స్, బర్డ్, రుయా, ఎస్వీయూ, వేదిక్, వెటర్నరీ, అగ్రికల్చర్, 108, 104, ఎలక్ట్రికల్, ఫారెస్ట్, టీటీడీ, అన్నమాచార్య, ఎన్. హెచ్.ఎం తదితర రంగాలలో పనిచేస్తున్న వారికి తక్షణమే హెచ్ఆర్ పాలసీ, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని,రెగ్యులర్, మినిమం టైం స్కేల్, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు ఒకటవ తారీఖునే వచ్చేటట్టు వార్షిక బడ్జెట్ ను విడుదల చేయాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, ఎస్.జయచంద్ర, చినబాబు, కుమార్, బుజ్జి, వరలక్ష్మి, సుబ్బరత్నమ్మ, రఘు, పురుషోత్తం, సిద్దయ్య, నరసింహులు, మునిరాజా, శివ తదితరులు పాల్గొన్నారు.

టిటిడి ఎఫ్ఎంఎస్ కార్మికుల నిరసన ప్రదర్శన

టిటిడి ఎఫ్ఎంఎస్ కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలని, లడ్డు కార్డు, దర్శన సౌకర్యం కల్పించాలని, మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు గది కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు నాయకులు టి.సుబ్రమణ్యం నేతృత్వంలో నిరసన ప్రదర్శన జరిగింది. టిటిడిలో వివిధ విభాగాల్లో 15వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, వీరికి ఉద్యోగ భద్రత లేదన్నారు. కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నేతలు సిద్దయ్య, ప్రభాకర్, పార్థసారధి, కేశవులు, కష్ణమూర్తి, శంకర్, ఆనందు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కందారపు మురళి

నేడు తిరుపతికి పవన్‌కల్యాణ్ రాక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కల్యాణ్ తిరుపతి జిల్లాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం మంగళవారం తిరుపతికి రానున్నారని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయంలో బయల్దేరి సాయంత్రం 4 గంటలకు తిరుపతి చేరుకుంటారు. 4.50 గంటలకు అలిపిరి శ్రీవారి పాదాల మెట్ల మార్గంలో కాలినడకన బయల్దేరి రాత్రి 8 గంటలకు తిరుమల చేరుకుని బస చేస్తారు. 2వ తేదీ బుధవారం ఉదయం శ్రీవారిని దర్శించుకుంటారు. అనంతరం 11.05 గంటలకు మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రాన్ని తనిఖీ చేస్తారు. బుధవారం రాత్రి తిరుమలలో బస చేస్తారు. అక్టోబర్ 3 న సాయంత్రం 4.30 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతిలో జరగనున్న వారాహి సభ కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 8.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడ తిరుగుప్రయాణం కానున్నారు.

ఓ వైపు 'సుప్రీం' వ్యాఖ్యలు..మరోవైపు 'సిట్' దర్యాప్తు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుమల లడ్డు వివాదంపై ఓ వైపు 'సిట్' దర్యాప్తు కొనసాగుతున్న నేపథ్యంలోనే, సోమవారం సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'తిరుమల లడ్డూ కల్తీ జరిగిందన్న రిపోర్టుపై సెకండ్ ఒపీనీయన్ తీసుకున్నారా? అని ప్రభుత్వం తరపు న్యాయవాదిని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మైసూర్/ ఘజియాబాద్ ల్యాబ్‌ల నుంచి ఎందుకు ఒపీనియన్ తీసుకోలేదు? ఇతర సప్లయర్ల నుంచి శాంపిల్స్ ఎందుకు తీసుకోలేదు. ముందుగానే పరీక్షలకు ఎందుకు పంపలేదు? కల్తీ జరిగినట్లు సాక్ష్యాలు చూపండి.. దేవుడినైనా రాజకీయాలకు దూరంగా పెట్టండి' అంటూ కీలక వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం చర్చనీయాంశమయ్యింది. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 'సిట్'పై మాజీ మంత్రి ఆర్‌కె రోజా కీలక వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నియమించిన సిట్ 'సిట్ అంటే సిట్... స్టాండ్ అంటే స్టాండ్' అని, తమకు ఈ సిట్‌పై ఏమాత్రం నమ్మకం లేదన్నారు. టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి సుప్రీం వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామన్నారు.

తిరుమలలో సిట్ అధికారులు

మూడో రోజు సోమవారం సిట్ బృందం తిరుమలలో ఆరు గంటల పాటు పోటు, మార్కెటింగ్, ల్యాబ్ విభాగాల్లో పరిశీలించింది. గత పదేళ్లకు సంబంధించిన వివరాలను సేకరించింది. పోటు, ల్యాబ్ కార్మికులతో మాట్లాడింది. సరుకులు తీసుకురావడం, నాణ్యత పరిశీలించడం, టెండర్ విధానం ఎలా ఉంటుందనే వివరాలన్నింటిని కార్మికుల నుంచి, అధికారుల నుంచి ప్రశ్నల రూపంలో వివరాలను రాబట్టినట్లు సమాచారం. మరో బృందం విశాఖ రేంజి డిఐజి గోపీనాథ్‌జెట్టి ఆధ్వర్యంలో చెన్నయ్‌లోని దిండిగల్ ఎఆర్ డెయిరీ పరిశీలనకు వెళ్లింది.

టిటిడిని స్వార్థ రాజకీయాలకు వాడుతున్నారు: చింతా మోహన్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శ్రీవారి లడ్డు అంశాన్ని స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ తనదైన శైలిలో విమర్శించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియాతో ఆయన మాట్లాడారు. సుప్రీం ధర్మాసనం తితిదేలో జరిగిన కల్తీ నెయ్యి గురించి అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర తరపు లాయర్ సిద్ధార్థ లోత్రా సమాధానం చెప్పలేకపోయారన్నారు. సున్నితమైన అంశంపై సీఎం చంద్రబాబు తొందరపడ్డారని, టీటీడి ఈవో కూడా అత్యుత్సాహాన్ని ప్రదర్శించారన్నారు. 100 రోజుల పరిపాలనలో ఏమి సాదించారని, మహిళలు ఆర్టీసి బస్సుల వైపు ఆశగా చూస్తున్నారన్నారు. టీటీడి ఉద్యోగులకు నోటీసుల ఇవ్వడం సహించబోమని, బోర్డు నిర్ణయాలను మాత్రమే వారు అమలు చేస్తున్నారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో యార్లపల్లి గోపి గౌడ్, అబ్దుల్ మజీద్ పటేల్, తేజోవతి, మునిశోభ పాల్గొన్నారు.

విశ్రాంత పోలీస్ సిబ్బందికి సత్కారం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

సెప్టెంబర్ నెలలో ఉద్యోగ విరమణ పొందిన నలుగురు పోలీసు అధికారులను స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో వారి కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. తిరుపతి ట్రాఫిక్ ఏఎస్ఐ జనార్ధన్ నాయడు, సి గోపాల్ రెడ్డి, తిరుచానూరు ఏఎస్ఐ ఎండి జీవరత్నం, ఆర్మ్‌డ్ రిజర్వుడు హెడ్ కానిస్టేబుల్ ఎస్. వి. శంకర ప్రసాద్ రెడ్డి పదవి విరమణ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అంటేనే క్రమశిక్షణకు మారుపేరు.. సాధారణ ప్రభుత్వ ఉద్యోగం వేరు.. పోలీస్ ఉద్యోగం వేరు.. అలాంటి శాఖలో సుదీర్ఘ కాలం బాధ్యతాయుతంగా సేవలు అందించి పదవి వీరమణ పొందడం అభినందనీయం అన్నారు.

పేదల భూములకు పట్టాలివ్వాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - ఓజిలి

పేదలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని రైతుసంఘం జిల్లాకార్యదర్శి హేమలత డిమాండ్‌చేశారు. తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. పెట్టుబడిదారులు, భూస్వాములు ఆక్రమించుకుంటుంటే రెవెన్యూ యంత్రాంగం ఏకపక్షంగా వారికి వత్తాసు పలుకుతోందన్నారు. అదే పేదలపై కుటిల నీతి చూపిస్తోందన్నారు. మండల పరిధిలోని మాచవరం, ముమ్మాయిపాలెం గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ పేదలకు సర్వే నంబర్ 207 ,226 లో 1986 సంవత్సరంలో 51 మందికి అనుభవ పట్టాలను , డీకేటి పట్టాలు మంజూరు చేశారని భూముల్లో నిరుపేద రైతులు సాగు చేస్తుంటే రెవెన్యూ యంత్రాంగం చెట్లను తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. తహశీల్దార్ పద్మావతికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్డిపల్లి చెంగయ్య, ముకుంద, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మురళి , గురవయ్య , కిష్టయ్య, రైతులు పాల్గొన్నారు.

శ్రీరామలో ఇంటర్నల్ హ్యాకథాన్-2024

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి - కరకంబాడి మార్గంలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్-2024ను ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవిందుకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యం, సజనాత్మకతను వెలికితీసి సమాజానికి ఉపయోగపడే విధంగా కొత్త విషయాలను కనుగొనడమే ఇంటర్నల్ హ్యాకథాన్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జయచంద్ర మాట్లాడుతూ కొత్త అంశాలపై విద్యార్థులు చేసే పరిశోధనల నుంచి ఉత్తమమైన పరిశోధనలను ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ఐఐసీ డాక్టర్ ఎన్.వాసు, కోఆర్డినేటర్ జమీల పాల్గొన్నారు.

ధార్మిక క్షేత్రంలో దళితులపై వివక్ష తగదు : ఆర్‌పిఐ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుమల తిరుపతి దేవస్థానం ధార్మిక క్షేత్రంలో దళితులపై వివక్ష తగదని ఆర్పిఐ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులు పి.అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీటీడిలోని విభాగాలలో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా ఇష్టానుసారంగా బదిలీలను చేసి అడుగడుగునా హేళన చేస్తున్నారని ఆరోపించారు. టీటీడి ఆరోగ్యశాఖ అధికారి మధుసూధన్ వర్కర్లను హీనంగా మాట్లాడుతున్నారన్నారు. ఆరోగ్యశాఖలో డిప్యూటి ఈఓగా భాధ్యతలు చేపట్టిన ఆశాజ్యోతి విధులను చక్కగా నిర్వర్తించినా ఆమెను అనరాని మాటలను అంటూ మానసికంగా క్షోభకు గురిచేస్తున్నారన్నారు. టీటీడిలో ఎస్సీ, ఎస్టీ వర్కర్లపై జరుగుతున్న మానసిక హింసపై ధ్వజమెత్తారు. ఈసమావేశంలో గొడుగుచింత గోవిందయ్య, భాస్కర్, బాబు పాల్గొన్నారు.

మురుగు నీటిలోనే ఆవాసం

కల్వర్టు నిర్మించాలని నిరసన దీక్ష

వర్షపు నీటితో ఇక్కట్లు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

వాన పడుతుంది అంటే అక్కడివారికి గుండెల్లో గుబులు.. ఇళ్లలో నుంచి బయటకు రాలేనంతగా మురుగునీరు చుట్టుముడుతుంది. ఎంతో భయానకంగా ఉండే పరిస్థితుల నుండి కాపాడాలని పంచాయతీ అధికారుల వైపు చేతులు చాస్తారు అక్కడి ప్రజలు. 'అయ్యా మా ఇళ్ల చుట్టూ మురుగునీరు చేరిపోయింది... వెంటనే సమస్యను పరిష్కారం చేయగలరు' అని ఏళ్ల తరబడి చేతులెత్తి మొక్కినా... అర్జీల రూపంలో వినతులను ప్రజాప్రతినిధులకు, అధికారులకు అందించిన ఇప్పటివరకు శాశ్వత పరిష్కారాన్ని చూపలేదు. ఎమ్మెల్యే పులివర్తి నాని ఇచ్చిన హామీ మేరకు శాశ్వత పరిష్కారంగా కల్వర్టు నిర్మాణం చేపట్టాలని భీష్మించుకుని టెంటు వేసుకుని నిరసన దీక్షకు దిగారు. ఇదంతా ఎక్కడ అనుకుంటున్నారా మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీ కేబిఆర్ నగర్లో స్థానిక నివాసుల దీనగాథ. 2007లో ప్రభుత్వం ద్వారా పట్టాలు పొంది నివాసాలు ఏర్పాటు చేసుకున్న కేబిఆర్ నగర్ వాసులకు మురుగు నీటి కాలువ ద్వారా సమస్యలు నిత్య కత్యమయ్యాయి. కె.బి.ఆర్ నగర్ కు వెళ్లే మార్గం వర్షం కురిసిందంటే అక్కడి ప్రజలు ప్రధాన మార్గానికి చేరుకోవడానికి తీవ్ర అవస్థలు పడవలసి వస్తోంది. మూడు రోజుల క్రితం కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున మురుగునీరు వాగు పొర్లడంతో కేబీఆర్ నగర్ కు వెళ్లే ప్రధాన వినియోగ మార్గం లోని పైపులు నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయాయి. కేబీఆర్ నగర్ కు విద్యుత్ సరఫరా అయ్యే విద్యుత్ స్తంభం కూడా నీటి ప్రవాహంలో ఉండడంతో మరింత భయానక పరిస్థితి స్థానికంగా నెలకొంది. ఇక్కడి నివాసితులు అధికారులకు సమస్యను మొరపెట్టుకోవడంతో తాత్కాలిక ప్రయోజనకరంగా అధికారులు మట్టిని వేయడానికి సిద్ధమయ్యారు. అయితే నివాసితులు మాత్రం శాశ్వత పరిష్కారం చూపాలని పట్టుబట్టి నిరసనకు దిగడంతో అధికారులు చేసేదేమీ లేక వెనుదిరిగారు.

ప్రతిపాదనలు సిద్ధం చేశాం : రమేష్, ఎంపిడిఒ, రూరల్

మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలో గల కేబీఆర్ నగర్ నివాసితుల ప్రయోజనార్ధం కల్వర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. టెండర్ల ప్రక్రియ పూర్తికాగానే పనులను మొదలు పెడతాం. కానీ కె.బి.ఆర్ నగర్ నివాసితులు కోరుతున్నట్లుగా వెంటనే కల్వర్టు నిర్మాణం చేపట్టడంపై నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని దష్టికి తీసుకెళ్లి మరింత త్వరగా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

కల్వర్టు నిర్మించాలని దీక్ష

కెన్సెస్ హోటల్లో బంగారు ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి - తిరుపతి సిటి

కెన్సెస్ హోటల్లో వసుంధర జ్యువెలర్స్ అండ్ సేల్స్ ఎగ్జిబిషన్‌ను మేయర్ డాక్టర్ శిరీష సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడకు చెందిన వసుంధర డైమండ్స్, జ్యువెలర్స్ ప్రదర్శన సోమ, మంగళవారాల్లో రెండు రోజులు ప్రదర్శన ఉంటుందని చెప్పారు. మహిళలు ధరించే డైమండ్స్, వజ్ర వైడూర్యాలచే తయారుచేసిన నక్లెసులు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. వసుంధర జ్యువెలర్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీదేవి మాట్లాడుతూ 45 వేల రూపాయలు నుండి 52 వేల రూపాయల వరకు ఒక క్యారెట్ డైమండ్ లభ్యమవుతుందని, నెలసరి వజ్ర పథకాలు ఈఎంఐ సదుపాయం ఉందన్నారు.

సమస్యలు వేగంగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

జిల్లా నలుమూలల నుండి వారి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలు వేగంగా పరిష్కరింపబడాలని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో పరిష్కారానికి నోచుకోకుండా.... ఇంత దూరం వచ్చామని, తాము ఇచ్చే అర్జీలను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను అర్జీదారులు వేడుకున్నారు.

అగ్రవర్ణాలపై చర్యలు తీసుకోవాలి : చెంచు మల్లికార్జున, యానాది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు

తిరుపతి జిల్లా డక్కిలి మండల పరిధిలో సర్వేనెంబర్ ఒకటిలో ఉన్న 70 ఎకరాలను స్థానికంగా ఉన్న 40 మంది రైతులు సాగు చేసుకుంటున్నారు. గత పదిహేళ్లుగా అగ్రవర్ణాలకు చెందినవారు తమ స్వాధీన అనుభవంలో ఉన్న భూమిని కబ్జా చేయడానికి విఫల యత్నాలను చేస్తున్నారని యానాది సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు తలపల చెంచు మల్లికార్జున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని ఇచ్చారు. స్వాధీన అనుభవంలో ఉన్న రైతులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

సాయంత్రం 6 దాటితే భయం : శ్రీనివాస్, టిడ్కో నివాసి, వికృతమాల

ప్రభుత్వం మంజూరు చేసిన టిడ్కో ఇళ్ల నుంచి సాయంత్రం 6 గంటలు దాటితే బయటకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నాం. మౌలిక వసతులు కల్పించి, స్థానికంగా ఉన్న భయానక పరిస్థితిని పోగొట్టాలి. 2019లో అప్పటి ప్రభుత్వం టిడ్కో ఇండ్లను మంజూరు చేసింది. వికతి మాల వద్ద నిర్మించిన 1800 టిడ్కో ఇళ్ల సముదాయానికి సంబంధించి ఎలాంటి మౌలిక వసతులు లేవు. ప్రస్తుతం 100 కుటుంబాలు మాత్రమే అక్కడ జీవిస్తున్నాం. వీధిలైట్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. సాయంత్రమైతే మందుబాబుల ఆగడాలకు స్థానికంగా భయానక వాతావరణంలో బతుకులు గడపాల్సి వస్తుంది. ఇప్పటికే పదిమార్లు కలెక్టర్‌కు, కమిషనర్‌కు, పోలీసు అధికారులకు వినతులు ఇచ్చాం. ఈ సమస్య పరిష్కారం కోసం ఇప్పటికే పదిసార్లు జిల్లా కలెక్టర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, జిల్లా పోలీసు అధికారులకు వినతులు ఇచ్చిన ఫలితం లేకపోయిందన్నారు.

కన్న కొడుకే హింసిస్తున్నాడు : పద్మ, ఎర్రమిట్ట

పిల్లల బాగు కోసం కువైట్ దేశానికి వెళ్లి 30 సంవత్సరాలు కష్టపడి అక్కడ సంపాదించిన ధనంతో పిల్లల బతుకులు చక్కదిద్దాను. అయితే వయసు ఒడిగిన తర్వాత పనిచేయలేక పిల్లల వద్ద ఉందామని స్వదేశానికి వచ్చిన నన్ను, నాకుసంబంధించిన ఆస్తిని కాజేయాలని కన్నకొడుకే హింసిస్తున్నాడు. 15 ఏళ్లకు మునుపు 12 లక్షల రూపాయలను వెచ్చించి తిరుమలలో ఓ దుకాణాన్ని కొనుగోలు చేసి కొడుకు ఎస్.రమేష్ వ్యాపారం చేసుకునేలా ఏర్పాటు చేశాను. ఈ నెల 13న నా పిల్లలు రమేష్, కిరణ్‌లు ముసలిదాన్నని చూడకుండా రోడ్డుపైకి గెంటేసి కొట్టారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తగిన చర్యలు తీసుకోకపోవడంతో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వచ్చినట్లు తెలిపారు.

ఫిర్యాదుదారులు సంతృప్తి పడేలా పరిష్కారం

తిరుపతి టౌన్ : ఫిర్యాదుదారులు సంతృప్తి పడేలా ప్రజాఫిర్యాదుల పరిష్కారం ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం 47 వినతులు వచ్చాయి. తమ వీధిలో చెట్ల కొమ్మలు ఎక్కువగా ఉండి ఇండ్లమీదపడేలా ఉన్నాయని, త్రాగునీరు నిర్దిష్ట సమయంలో సరఫరా చేయాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతులు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్ ఉన్నారు.

మోడల్ స్కూలు అభివృద్ధికి అండ

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్: మోడల్ స్కూలు పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా వుంటానని మోడల్ స్కూల్స్ ఛైర్మన్ అవసరం సురేష్ రెడ్డి పేర్కొన్నారు. కెవిబిపురం మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్లో సెకండ్ సెప్టెంబర్ కమిటీ పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల అధ్యక్షులు రామాంజులు నాయుడు మాట్లాడుతూ మోడల్ స్కూల్ పాఠశాల అభివృద్ధికి అండగా వుంటానని ఏ పాఠశాలకి అవసరమైన వసతులను ప్రభుత్వంతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. స్కూలు ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ఆటస్థలం, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేష్, కటయ్య, సుధాకర్, ఉపాధ్యాయులు జయకుమార్, కిషోర్ కిరణ్, అన్నయ్య కళావతి, సుభాషిణి పాల్గొన్నారు.

పారిశ్రామిక అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే

టైర్ల కంపెనీ ప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నగరి నియోజకవర్గంలోని నింద్ర, విజయపురం మండలాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. నింద్ర మండల కేంద్రంలో టైరోత్ టైర్ల కంపెనీ ప్రతినిధులతో సోమవారం సమావేశం నిర్వహించారు. కెనడా టెక్నాలజీతో పెట్టుబడి పెట్టి టైర్ల కంపెనీ ఏర్పాటు చేస్తామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నగరి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రభుత్వం నుండి ఇన్సెంటివ్‌లు, సబ్సిడీలు, ఇతర ప్రభుత్వ ప్రోత్సాహకాలు కల్పనకు చర్యలు తీసుకుని పరిశ్రమలు ఏర్పాటుకు సహకరిస్తామని తెలిపారు.

వెలుగు ఏపిఎం బాధ్యతల స్వీకరణ

ఏపీఎం సిహెచ్ మునెయ్య

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలం వెలుగు మహిళా సమాఖ్య ఏపీఎంగా సిహెచ్ మునెయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి మండలంలో వెలుగు ఆఫీస్ నుండి నుంచి ఇక్కటికి బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఇందిరమ్మ తొట్టంబేడుకు బదిలీ అయ్యారు. సిసిలుగా వెంకట రత్నం, వీర జీనప్ప, కెవిబి పురం మండలం నుంచి బదిలీ అయి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిసిలు జానకిరామ్, జగదీష్ శ్రీకాళహస్తి మండల సమాఖ్య కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎం మునెయ్య మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో మహిళా సమాఖ్య గ్రూపులకు అందుబాటులో ఉంటూ వారికి సరైన సమయంలో అవగాహన కల్పిస్తూ ఇబ్బందులు లేకుండా సకాలంలో సిసిల ద్వారా లోన్లు ఇప్పించడం, తిరిగి రికవరీ చేయడం వంటివి సకాలంలో చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు, మహిళ సంఘాల గ్రూపుల సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడల పోటీకి బాలుర గురుకుల విద్యార్థులు

ప్రజాశక్తి -కోట : కోట మండలం చిట్టేడులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా క్రీడల పోటీకి ఎంపికయ్యారు. ఇటీవల స్కూలు స్థాయిలో నిర్వహించిన అండర్ 19 విభాగంలో ఈ మహేష్ 100 మీటర్లు, 200 మీటర్లు లాంగ్ జంప్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. సిహెచ్‌దావీద్ 1500 మీటర్ల పందెంలో ద్వితీయ స్థానం సాధించాడు. అండర్ 17 విభాగంలో వై చరణ్, అండర్ 17 విభాగంలో 1500 మీటర్ల పందెంలో ప్రథమ స్థానం పొందాడు. అండర్ 14 విభాగంలో సిహెచ్ సాయిమోహన్ ఖోఖో జిల్లా స్థాయి టీంలోకి ఎంపికయ్యాడు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను గురుకుల కళాశాల పీడీ కార్తీక్‌ను, పాఠశాల పిఈటి మూర్తిలను పాఠశాల ప్రిన్సిపాల్ శుభాకర్ రావు, ఉపాధ్యాయులు, పలువురు విద్యార్థులు అభినందించారు.

జిల్లా పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు

గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌గా కరీమా బేగం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్‌గా కరీమా బేగం సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో తెనాలి లో పని చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా గూడూరుకి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అక్రమ మద్యంపై చర్యలు చేపడతామన్నారు. అనంతరం సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న కరీమాబేగం

చెత్త బుట్టల పంపిణీ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలో సోమవారం ఉదయం ఎంపిపి సుబ్బులక్ష్మి ఆధ్వర్యంలో గ్రామస్తులకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. టిడిపి అధ్యక్షుడు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీలో ప్రతి ఒక్కరూ ఇంట్లో చెత్తాచెదారాన్ని ఈ బుట్టల్లో వేసి ఉదయం వచ్చే పంచాయతీ వాహనాలల్లో వేయాలని సూచించారు. ఇలా చేస్తే పంచాయతీ పరిశుభ్రంగా వుంటుందని లేదంటే దోమలు చేరి ప్రజలకు అనేక రోగాలు వస్తాయన్నారు. ఈ చెత్త బుట్టలు వాడి ఇంటి పరిసరాలను శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి ఇందిర, ఉప సర్పంచ్ ముని రాజా, మహిళ పోలీస్ కాంచన పాల్గొన్నారు.

రైతు సంఘం అధ్యక్షులుగా రమణయ్య

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని రైతు సంఘాలకు రైతు సంఘం అధ్యక్షులుగా కూరిపత్తివారిపల్లి పంచాయతీ అంబేద్కర్ కాలనీకి చెందిన దానాసి రమణయ్యను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలు మేరకు రైతు సంఘాల సభ్యులు అధ్యక్షుడిని ఎన్నుకున్న సందర్భంగా రమణయ్య ఎమ్మెల్యే నానికి కృతజ్ఞతలు తెలిపారు.

శాప్ ఛైర్మన్‌ను కలిసిన మురళీనాయుడు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శాప్ ఛైర్మన్ రవి నాయుడును తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు గాలి మురళీ నాయుడు సోమవారం తిరుపతిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు. చిన్న వయసులోనే శాప్ ఛైర్మన్ పదవి దక్కడం గొప్ప విషయమని మురళి నాయుడు అన్నారు. చంద్రబాబుకు రుణపడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, కోబాకు లక్ష్మణ్, కస్తూరయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

శాప్ ఛైర్మన్‌ను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

వైద్య పరీక్షలకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక పురపాలక సంఘం పరిధిలోని నంది మంగళం గ్రామానికి చెందిన కుమారి మోక్షిత (6) లివర్ వ్యాధితో బాధపడుతోంది. ఈ విషయం తెలిసి ఆమె చికిత్స కోసం పేదవారికి సహాయం చేయాలన్న దృక్పథంతో .పుత్తూరు మున్సిపాలిటీ కి చెందిన దాత భవాని విష్ణు స్పందించి వారికి 10 వేలు రూపాయలు నగరి జనసేన ఇన్‌ఛార్జి మెరుపుల మహేష్ చేతులతో ఆర్థిక సాయం చేశాడు. ఈ కార్యక్రమంలో మెరుపుల మహేష్, జగదీశ్వర రాజు, కటికం నాగార్జున పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా బి ఎన్ కండ్రిగ ఎస్ఐ వి విశ్వనాథ్ నాయుడు, ముఖ్య అతిథులుగా హాజరై రోడ్డు భద్రతకు సంబంధించి పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీసు అధికారులు, ప్రజా ప్రగతి ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సత్కారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): కలెక్టర్ వెంకటేశ్వర్‌ను రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ముత్తంశెట్టి సునీల్ చక్రవర్తి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

సన్మానిస్తున్న ముత్తంశెట్టిసునీల్ చక్రవర్తి

మహిళల అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలి : మహిళా వర్సిటీ వీసీ

ప్రజాశక్తి - క్యాంపస్ : మహిళల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని మహిళా విశ్వ విద్యాలయం వీసీ ఆచార్య ఉమ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సీబీఎస్ఈతో కలిసి సీబీఎస్ఈ పాఠశాల ప్రిన్సిపాళ్లకు సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీలలో రెండు రోజుల జాతీయ స్థాయి ఎక్స్‌పోజర్ విజిట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ వీసీ ప్రొఫెసర్ వి. ఉమ మాట్లాడుతూ మహిళా విశ్వవిద్యాలయం మహిళలను అన్ని రంగాలలో తీర్చిదిద్దడానికి 40 ఏళ్ల క్రితం స్థాపించారని, గురువులు తమ జ్ఞానం, నైపుణ్యాలు, నైతిక విలువలను విద్యార్థులకు సరిగ్గా అందించడమే సమాజం ఉపాధ్యాయులకు అప్పగించిన బాధ్యత అన్నారు. ప్రవేశం, సమానత్వం, నాణ్యత, అందుబాటు, మరియు బాధ్యత అనే ఐదు ప్రధాన సూత్రాల ఆధారంగా రూపుదిద్దుకున్న జాతీయ విద్యా విధానం 2020 భవిష్యత్తులో జాతీయ, ప్రపంచ స్థాయి సవాళ్లను ఎదుర్కొనే విధంగా యువ మేధావులను సిద్ధం చేసేందుకు తోడ్పడుతుందన్నారు. నైపుణ్యాలను అందిపుచ్చుకుని సాధికారత కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని, సీబీఎస్ఈ, నైపుణ్య విద్యా విభాగం కార్యదర్శి రాజీవ్ పాండే, సమన్వయకర్త ప్రొఫెసర్ ఉమాదేవి, డీన్ ప్రొఫెసర్ పి సుజాత పాల్గొన్నారు.

రేపటి నిరసన దీక్షను జయప్రదం చేయండి : ఐద్వా

ప్రజాశక్తి- తిరుపతి టౌన్ : నూతన మద్యం పాలసీని వ్యతిరేకిస్తూ ఐద్వా ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ బుధవారం గాంధీ విగ్రహాల ముందు నిరసన దీక్షలు చేపట్టాలని జిల్లా కార్యదర్శి పి.సాయిలక్ష్మి పిలుపు నిచ్చారు. అత్యధిక సంఖ్యలో మద్యం షాపులు కేటాయించి ప్రజలను మత్తులో ముంచడం సరైంది కాదన్నారు. నాణ్యమైన మద్యం అంటే మహిళలపై హింస జరగకుండా, మహిళల అక్రమ రవాణా జరగకుండా, ప్రమాదాలను నివారించే మద్యాన్ని సరఫరా చేస్తారా?' అంటూ ఎద్దేవా చేశారు. తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించాలన్నారు.

టైక్వాండో పోటీల్లో పవన్‌కుమార్‌కు గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: గోవాలో ఈ నెల 28, 29 తేదీలలో జరిగిన విఫా జీ విన్ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ టైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలలో తిరుపతికి చెందిన పవన్ కుమార్ గోల్డ్ మెడల్‌ను కైవసం చేసుకున్నారు. గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ టైక్వాండో ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలకు ఐదు దేశాలకు చెందిన క్రీడాకారులు 2వేల మందికి పైగా పాల్గొన్నారు. ఈ పోటీలలో పవన్ కుమార్ కని శెట్టి 75 కేజీల విభాగంలో క్యెరో జి (ఫైటింగ్)లోబ్లాక్ బెల్ట్ సీనియర్ కేటగిరిలో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.

'స్పెషల్ సమ్మరీ'కి సహకరించండి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్ : ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తిరుపతి నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎన్.మౌర్య అన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 పై వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులతో సోమవారం ఉదయం సమావేశం నిర్వహించారు. ఆగష్టు 20 నుండి సెప్టెంబర్ 20వ తేదీ వరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 ఇంటింటి సర్వేలో వచ్చిన ఫారం వివరాలు అందరికి వివరించారు. యాగ్జలరీ పోలింగ్ కేంద్రాలను, అదనపు పోలింగ్ కేంద్రాలుగా గుర్తించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, తహశీల్దార్ భాగ్యలక్ష్మి, డి.టి.జీవన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

రాష్ట్ర బ్యాడ్మింటన్ పోటీలకు 'సాయి విద్యానికేతన్' విద్యార్థి అష్రఫ్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక సాయి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థి అష్రఫ్ బ్యాడ్మింటన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ పేర్కొన్నారు. స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు మండల స్థాయి డివిజన్ స్థాయి జిల్లా స్థాయిలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి అష్రఫ్ ను సత్కరించారు. ముమ్ముందు ఇలాంటి విజయాలను ఎన్నో సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కొని యాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది శ్రావణి , చైతన్య, మల్లికార్జున, ఇంతియాజ్ ఆయేషా పాల్గొన్నారు.

అష్రఫ్‌ను సన్మానిస్తున్న స్కూలు యాజమాన్యం

పుత్తూరు టౌన్ : తిరుపతిలో ఆదివారం జరిగిన జిల్లా స్థాయి అండర్ - 17 విభాగంలో రోడ్ స్కేటింగ్, స్పీడ్ స్కేటింగ్ పోటీలలో పుత్తూరు పట్టణానికి గేటు పుత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. పదవ తరగతి చదువు తు న్న విద్యార్థి నిరంజన సాయి ప్రథమ, ద్వితీయ సంధించి రాష్ట్ర జట్టుకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెజె వేములు. తెలిపారు. ప్రోత్సహించిన సీనియర్ పిడిలు. పి జయదేవ్, ది షంషుద్దీన్ ఇతనికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన జి. ప్రతాప్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మురళి మోహన్, రామూర్తి రెడ్డి, వెంకట రమణ కుమార్, రాజేంద్ర, సుబ్రమణ్య ,జయ భారతి పాల్గొన్నారు.

చేనేత రంగ అభివృద్ధికి కృషి

రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : చేనేత రంగ అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల చేనేత కార్మిక యూనియన్ నాయకులు గంజి మాధవయ్యను ఆయన నివాసంలో సోమవారం కలిసి అభినందనలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య మాట్లాడుతూ నేటి ప్రభుత్వం, , మంత్రి లోకేష్ చేనేత కార్మికులు అధికంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా వున్న కారణంగా చేనేత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తారన్నారు. తిరుపతి , చిత్తూరు జిల్లాలోని చేనేత కార్మికుల సంక్షేమానికి, అభివృద్ధికి, వృత్తి సంరక్షణకు కార్పొరేషన్ తొలి సమావేశంలోనే విధులు, నిధులు గురించి తెలుసుకొని కార్మికులకు సహాయ పడతానని తెలిపారు. అనంతరం చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల వాసు , గౌరవ అధ్యక్షులు కెవి కుప్పయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి షణ్ముగ వర్మ మాట్లాడుతూ చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిం చాలన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు నియమితులైన తర్వాత తిరుపతిలో చేనేత సమావేశం ఏర్పాటు చేసి, ప్రభుత్వానికి నివేదిక, ప్రతిపాదన పంపి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెనుమూరు మండల మాజీ ఎంపిపి జిషణ్ముగ వర్మ, మాజీ ఎంపిపి మీరా, పెనుమూరు రామకృష్ణ చేనేత సొసైటీ అధ్యక్షులు, మాజీ డిసిసిబి డైరెక్టర్ చల్లా బాలాజీ, చిత్తూరు జిల్లా చేనేత కార్మిక యూనియన్ ప్రధాన కార్యదర్శి కందల బాలాజీ, సీనియర్ చేనేత నాయకులు అరుణాచలం, లోక నాథం శెట్టి, పి గోపాల్ శెట్టి, బి లక్ష్మీపతి, కె జానకి రాముడు, బి శేఖర్, గొల్లపల్లికి చెందిన గోలి చలపతి స్వామి, చేనేత సంఘం నాయకులు, కార్మికుల పాల్గొన్నారు.

గంజి మాధయ్యను సన్మానిస్తున్న చేనేత సంఘాల నాయకులు

విద్యార్థినులకు అభినందనలు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో వివిధ క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన విద్యార్థినులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవి నాయుడు అభినందించారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సి. భువనేశ్వరి దేవి ఆధ్వర్యంలో కళాశాల క్రీడాకారిణుల అభినందన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ రవి నాయుడు హాజరయ్యారు. ప్రిన్సిపల్ కళాశాలలో క్రీడాకారులు సాధించిన వివిధ క్రీడల్లో రాష్ట్ర,జాతీయ స్థాయిల్లో పథకాలు సాధించిన విద్యార్థిలందరినీ సమగ్రంగా వివరిస్తూ, ముఖ్యంగా గ్రాప్లింగ్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ మూడో స్థానంలో ఈ కళాశాల విద్యార్థులు నిలిచారని వివరించారు. శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో మూడవ స్థానంలో రావడం అంత సులువైన విషయం కాదని, గ్రామీణ స్థాయి నుంచి వచ్చిన విద్యార్థినులందరూ ఇంత మంచి స్థాయిలో రాణించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ సాయి సుమతి, కళాశాల క్రీడాకారిణులు, నందనం ఫౌండేషన్ డైరెక్టర్, ఎస్వీయూ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు డా.వివేక్, తెలుగునాడు యువత అధ్యక్షులు వాసు, డాక్టరు స్నేహలత, డా.జయమ్మ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్, ఎన్ సిసి విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రంపై అవగాహన

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): ప్రాథమిక పాఠశాలలో విద్య విద్యార్థులు పాఠశాల దశ నుంచి విజ్ఞాన శాస్త్ర పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శ్రీ విద్యానికేతన్ డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ బీరం ఈశ్వరి అన్నారు. శ్రీ విద్యానికేతన్ డిగ్రీ డిగ్రీ కళాశాల లోని డిపార్టుమెంట్ ఆఫ్ సైన్స్ సెస్ టెక్నాలజీ , నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్, టెక్నాలజీ కమ్యూనికేషన్స్ ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం విజ్ఞాన విహంగం పేరుతో చిత్తూరు జిల్లాలోని గ్రామీణ, సెమీ అర్బన్ పాఠశాలలో సోమవారం పలు పాఠశాలల్లోని విద్యార్థులకు సైన్స్ ఫేర్ ద్వారా ప్రాథమిక విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ప్రాథమిక విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కల్పించడానికి శ్రీ విద్యానికేతన్ పి. గీత, డాక్టర్ డి. లీలా రాణి లను ప్రిన్సిపల్ ఇన్విజిలేటర్లగా నియమించుకున్నారు. వీరితో కలిసి 9 జిల్లా పరిషత్ హైస్కూల్స్ ఎ.రంగంపేట, భాకరాపేట, తొండవాడ, నరసింగాపురం, ఐతేపల్లి, చెర్లోపల్లి, పుదిపట్ల, చంద్రగిరి బాయ్స్, చంద్రగిరి గర్ల్స్ స్కూలుతో పాటు ప్రైవేటు పాఠశాలలైన సాయిసుధా ఇంగ్లీషు మీడియం హైస్కూల్ పుదిపట్ల, న్యూ సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ చంద్రగిరి, విద్వస్ హైస్కూల్ కాలూరు క్రాస్ నందు కూడా సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థులకు ప్రాథమిక విజ్ఞాన శాస్త్రంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని ఉత్తేజితులయ్యారు.

ఎన్‌సిసి నిర్వహణ భేష్

ఎన్‌సిసి డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ గుర్బీర్‌పాల్ సింగ్

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని ఎన్‌సిసి బెటాలియన్ నిర్వహణ, విద్యార్థులకు, క్యాడేట్లకు అందించే శిక్షణ పని తీరు భేషుగ్గా ఉందని డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ గురుబీర్ పాల్ సింగ్ పేర్కొన్నారు. తిరుపతిలోని ఎన్‌సిసి గ్రూప్ కమాండెంట్ ప్రధాన కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ గురుబీర్ పాల్ సింగ్ మాట్లాడుతూ దేశంలోని ప్రధాన శిక్షణ కేంద్రాలను పరిశీలించేందుకు పర్యటిస్తున్నానని, ఇందులో భాగంగా సోమవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రధాన శిక్షణ కేంద్రమైన తిరుపతిని సందర్శించామన్నారు. ఇక్కడ నేషనల్ కార్ప్స్ (ఎన్‌సిసి) శిక్షణ శిబిరాలు, ఎన్‌సిసి అధికారులు విద్యార్థులకు అందించే వివిధ రకాలైన సౌకర్యాలు, ఇతర శిక్షణ నైపుణ్యాభివృద్ధిలో ఎంతో మెరుగ్గా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో ప్రతి రాష్ట్రానికి ఒకటి ఒక ప్రత్యేకమైన ఎన్‌సిసి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో వివిధ దశలలో చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా తిరుపతిని కూడా ప్రధాన కేంద్రంగా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -దొరవారిసత్రం: స్విమ్స్,శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో సోమవారం తొగరాముడి పిహెచ్‌సి పరిధిలో ఉచిత క్యాన్సర్ వైద్య నిర్ధారణ పరీక్షలు ప్రారంభించామని వైద్యాధికారి డాక్టర్ తరుణ్ సాయికుమార్ తెలిపారు. పిహెచ్‌సి పరిధిలోని కల్లూరులో సోమవారం ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు మామోగ్రామ్,పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవీన, స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డిపద్మావతి, సర్పంచ్ ఐ డిల్లెమ్మ, పంచాయతీ కార్యదర్శి బి.మధు, మాజీ జెడ్పీటీసీ ఐ రత్నయ్య, పిహెచ్ ఎన్ వరలక్ష్మి, సూపర్వైజర్ విజయలక్ష్మి, ఎంల్ హెచ్ పి ఎన్.భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం జె రాజకుమారి, నర్సింగ్ సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

చంద్రగిరి ఏరియా ఆస్పత్రిలో మొదటి పోస్టుమార్టం

ప్రజాశక్తి రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం మొదటి పోస్టుమార్టం చేశారు. రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయంతో జయపాల్ నాయుడును వైద్య చికిత్సల కోసం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. అయితే జయపాల్ నాయుడును పరీక్షించిన సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ మృతి చెందినట్లు ధృవీకరించారు. దీనిపై డాక్టర్ పి అరుణ స్పందిస్తూ పోస్టుమార్టం చేయడం కోసం డిసిహెచ్ఎస్ డాక్టర్ ఆనందమూర్తిని సంప్రదించారు. ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించేందుకు అనుమతి, సహకారం కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణకాంత్ ద్వారా పోస్టుమార్టం అసిస్టెంట్ బాలచంద్రను హుటాహుటిన చంద్రగిరికి పంపించారు. దీంతో సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, డాక్టర్ పి.సస్యశ్రీ ఆధ్వర్యంలో మొదటిసారి జయపాల్ నాయుడు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇప్పటి వరకు పోస్టుమార్టం కోసం తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలకు వెళ్ళాల్సి రావడం, కనీసం 24 నుండి 36 గంటల సమయం నిరీక్షించాల్సివచ్చేది. ఈ స్థితి నుండి చంద్రగిరిలో పోస్టుమార్టం నిర్వహించడం ద్వారా కేవలం 4 గంటల వ్యవధిలో పోస్టుమార్టం ప్రక్రియ పూర్తి చేసి బాధిత కుటుంబ సభ్యులకు ఇబ్బందులు లేకుండా అప్పగించారు. దశాబ్ద కాలానికి పైగా ఎదురు చూసిన ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బందికి ఎంఎల్ఎ పులివర్తి నాని చొరవతో పోస్టుమార్టం గది ప్రారంభానికి నోచుకుంది.

IN THE COURT OF THE I ADDL. JUNIOR CIVIL JUDGE, CHITTOOR
O.S.No.471 of 2022

Between:
K.M. Shoukath Ali and another ... Plaintiffs.

And:
Nazimunnisa and others ... Defendants.

SUMMONS TO 7TH DEFENDANT

To
K.M. PARVEENA,
W/o. S. Sharif,
D.No. 14-327/1,Panchalipuram,
Renigunta,Tirupati District.

Please take notice that the Plaintiffs have filed the above suit against you and others. The said suit stands posted to **11.10.2024** for your appearance before the I Addl. Junior civil Judge's Court, Chittoor. Please attend before the above said Court on **11.10.2024 at 10-30 a.m.** either in person or through your counsel and file your objections if any, failing which the matter will be decided exparte.

T. TYAGARAJU
Advocate for Plaintiffs
Place :Chittoor,Date:30-09-2024

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JFCM PUTTUR
O.S.No. 59/2024

Between:
Sapthagiri Grameena Bank, Vadamalapeta
Rep by its R.M. Tirupati ...Plaintiff
And
1. Samireddy Harinatha Reddy
2. S. Uma
3. S. Dileep
4. S. Tejaswani ...Defendants

పై కనిన దావాలో 1వ ప్రతివాదికి దావా సమన్లు

To
సామిరెడ్డి హరినాథరెడ్డి, తండ్రి వెంకట రెడ్డి, బాలినాయుడు కండ్రిగ గ్రామం, శీతారామపురం పోస్టు, వడమాలపేట మండలం, తిరుపతి జిల్లా. Now residing at D.No.10-44/15-1, Upstairs, K.V.Nagar, Near Mruthyanjaya Temple, Thiruchanur, Tirupati Dist., A.P.

పై దావాలో 1వ ప్రతివాదికి కోర్టు మరియు పోస్టు ద్వారా సమన్లు పంపినను ముట్టనందున కోర్టువారు పేపరులో ప్రకటన చేయుటి ద్వారా తెలియజేయుమనగా ఇందుమూలముగా తెలియచేయుచున్నాము. పై కనిన కేసులో 1వ ప్రతివాది 17.10.2024వ తేది ఉదయం గం॥10:30ని॥లకు పైకోర్టువారి ఎదుట వకీలు ద్వారాగానీ, నేరుగా గానీ హాజరుకావలయును. అట్లు కానియెడల 1వ ప్రతివాదిపై పరోక్షముగా తీర్మానించబడును. ఇది కోర్టువారి ఉత్తర్వు.

వి.ఉదయ్‌కుమార్, బి.కామ్, బి.యల్
సి.ఆనందయ్య, బి.ఎ., బి.యల్.
సెల్: 9441574791

క్రైం న్యూస్

ద్విచక్ర వాహనాలు ఢీ

ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం నాయుడుపేట- పూతలపట్టు జాతీయ రహదారిలోని ఐతేపల్లె వద్ద సర్వీస్ రోడ్డుపై చోటు చేసుకుంది. చంద్రగిరి పోలీసుల కథనం మేరకు..ఐతేపల్లె సర్వీస్ రోడ్డులో దామలచెరువు నుండి ప్రసాద్, మహేష్‌లు తిరుపతికి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. మంగళి పట్టు గ్రామానికి చెందిన జయపాల్ నాయుడు ద్విచక్ర వాహనంపై ఐతేపల్లె నుండి మంగళి పట్టు వైపు వెళుతుండగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మంగళి పట్టుకు చెందిన ముండ్లూరి జయపాల్ నాయుడు (50) కిందపడి తలకు తీవ్రంగా గాయపడ్డాడు. మరో ద్విచక్ర వాహనంలో వెళుతున్న ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో నేషనల్ హైవే సిబ్బంది, చంద్రగిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. క్షతగాత్రుడు జయపాల్ నాయుడుని 108 సాయంతో చికిత్స నిమిత్తం తరలిస్తుండగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. తీవ్ర గాయాల పాలైన ప్రసాద్, మహేష్ లను ప్రైవేటు వాహనంలో ప్రథమ చికిత్స నిమిత్తం తిరుపతి రుయాస్పత్రికి తరలించారు. జయపాల్ నాయుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చంద్రగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిత తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి -దొరవారిసత్రం: చెన్నై- కలకత్తా జాతీయ రహదారిపై తమిళనాడు రేషన్ బియ్యం లోడుతో వెళుతున్న ఓ వాహనాన్ని పట్టుకున్నామని ఎస్ఐ రామకృష్ణ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెన్నై నుండి నెల్లూరు వెళుతున్న వాహనాన్ని సివిల్ సప్లై అధికారులు కాపు కాసి పట్టుకున్నారని తెలిపారు. సివిల్ సప్లై అధికారులు అందిన సమాచారం మేరకు పోలిరెడ్డి పాలెం జాతీయ రహదారి పక్కనే బస్టాండ్ వద్ద కాపు కాసి ఈ వాహనాన్ని ఎస్ఐ రామకృష్ణ నాయక్, డిప్యూటీ తహశీల్దార్ ఓబయ్య పట్టుకున్నారు. అందులో 3,350 కిలోల తమిళనాడు రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించి, వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. అందులో ఉన్న బియ్యాన్ని సూళ్లూరుపేట సివిల్ సప్లై గోడౌన్ కు తరలించినట్లు తెలిపారు.

దొంగ అరెస్టు

ప్రజాశక్తి - పిచ్చాటూరు: చైన్ల దొంగతనాలకు పాల్పడుతున్న ఓ అంతర్ రాష్ట్ర దొంగను పట్టుకున్నామని పోలీసులు సోమవారం తెలిపారు. పోలీసుల కథనం మేరకు.. తమిళనాడు తిరువళ్లూరు కాశీనాథపురానికి చెందిన ఆర్ సూర్యను స్థానికుల ఫిర్యాదు మేరకు చైన్ల దొంగతనానికి పాల్పడుతుండగా పట్టుకున్నామని తెలిపారు. ఇతనిపై గతంలో పలు స్టేషన్లలో కేసులు నమోదై వున్నాయని పిచ్చాటూరు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

సమస్యలకు త్వరితగతిన పరిష్కారం: సబ్ కలెక్టర్

ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు డివిజన్ పరిధిలోని సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తెలిపారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రధానంగా భూ సమస్యలపై వినతులు స్వీకరించారు. త్వరిత గతిన సమస్యలు పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

పెన్వీర్ కంపెనీ రూ.50 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విజయ వాడ వరద బాధితులకు సహాయం అందించడంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పెన్వీర్ కంపెనీ ప్రతినిధులు మేనేజింగ్ డైరెక్టర్ పిలిప్స్ థామస్, డైరెక్టర్ గంటా మధుకృష్ణలు కలసి యాభై లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో బీదా రవి చంద్ర, ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.


విరాళం అందిస్తున్న పెన్వీర్ కంపెనీ ఎమ్‌డి పిలిప్స్ థామస్

విద్యార్థుల ఉత్తరాలకు ప్రశంస

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: పత్తిపాక ఫౌండేషన్, తెలంగాణ గరిపెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో 'అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి..' కార్యక్రమం ఇటీవల నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాసిన ఉత్తరాలకు ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్, తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి సోమవారం ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా యువశ్రీ మురళి మాట్లాడుతూ సెల్ ఫోన్ మోజులో, సామాజిక మాధ్యమాల ముసుగులో ఉత్తరాల ప్రాధాన్యత గురించి అవ్వా తాతల మధ్య పెరిగిన అనుబంధాలు, ఆప్యాయతల గురించి నేటి విద్యార్థుల సృజనాత్మక రచనా నైపుణ్యాలను వెలికితీయాలనే సంకల్పంతో ప్రముఖ రచయిత చొక్కాపు వెంకటరమణ డెబ్బై ఐదవ పుట్టిన రోజు సందర్భంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల పిల్లలను భాగస్వాములను చేయడం, అందులో కల్లివెట్టు పాఠశాల విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాదెండ్ల మురళి, సురేష్ బాబు, వేణుగోపాల్, ఒబ్బుదేవి ప్రసాద్, మాధవీలత, దాసు, లక్ష్మయ్య, జగన్నాథం పాల్గొన్నారు.

ఇంటింటికీ పింఛన్లు అందించండి: కమిషనర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: లబ్ధిదారుల ఇంటింటికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాలని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ బిఎస్ గిరి కుమార్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అక్టోబర్ 1న చేపట్టనున్న పెన్షన్ల పంపిణీని ఉద్దేశించి కమిషనర్ సచివాలయ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. మంగళవారం ఉదయం ఆరు గంటల నుంచే సిబ్బంది పనిలో ఉండాలని 10 గంటల్లోగా పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని సూచించారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -కోట : రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ కటారి. జయ జయ రావు అన్నారు. సోమవారం కోట మండల కేంద్రంలో నార్త్ గిరిజన కాలనీ లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులపై ప్రజలందరూ అవగాహన చేసుకోవాలన్నారు. మాట్లాడుతూ హక్కులకు ఎలాం టి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కు ల సాధనకు కృషి చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ భవాని పాల్గొన్నారు.

గౌరవ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో గూడూరు
I.P. No.14 / 2023

నాను సంతోష్ కుమార్ రెడ్డి ...పిటిషనరు
మరియు
1. నాను రాజగోపాల్ రెడ్డి
2. తాటిపర్తి జనార్థన్ రెడ్డి
3. తాటిపర్తి శ్రీలత
4. తాటిపర్తి వివేక్ కుమార్ రెడ్డి
5. చెన్నూరు వెంకటరమణారెడ్డి
6. నాను కుశల్ కుమార్ రెడ్డి

...రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై నెంబరు నందలి పిటిషనరు అయిన నాను సంతోష్ కుమార్ రెడ్డి తండ్రి, వెంకటక్రిష్ణారెడ్డి, గునపాడు గ్రామము, చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లా అను అతను మొదటి రెస్పాండెంటు అయిన నాను రాజగోపాల్ రెడ్డి, తండ్రి శేషురెడ్డి, గునపాడు గ్రామము, చిట్టమూరు మండలం, తిరుపతి జిల్లా అను అతనిని దివాలా కోరగా తీర్మానించి అతను రెండు నుండి నాల్గవ ప్రతివాదులకు వ్రాసి ఇచ్చిన రిజిష్టరు పత్రములను రద్దు పరచవలసిందిగా కోరుచూ పై నెంబరు పిటిషనును దాఖలు చేసియున్నందున ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నయెడల 4-10-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టునందు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేనియెడల ఎటువంటి అభ్యంతరాలు లేనట్లుగా తీర్మానించబడును.

ఎస్. గంగిరెడ్డి, యం.ఎ, బి.ఎల్.,
పిటిషనరు తరపు న్యాయవాది,
సెల్ నెం. 9440658156.